# Awareness on Children Health

## చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

కొయ్యలగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: చిన్నపిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ విష్ణుప్రియ పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా చిన్నారులకు గురువారం వైద్య సేవలను అందించారు. చిన్నపిల్లల వైద్యనిపుణుల బృందం పిల్లలకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. సీఎఫ్ఎం స్పెషలిస్ట్ డాక్టర్ శివరాం, చంద్రశేఖర్, సాయిప్రసాద్, శాలిని పాల్గొన్నారు.



చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యురాలు విష్ణుప్రియ